ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

హైదరాబాద్
30-11-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 88

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# కెసిఆర్ ఎప్పుడు రావాలో
# అప్పుడే వస్తారు

- కొందరు మూర్ఖులు కనిపించడం లేదంటున్నారు
- కెసిఆర్‌ది దొంగదీక్ష అన్న వారికి ఉద్యమం ఏంతెలుసు
- కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్





కొందరు మూర్ఖులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లాడుతున్నారని.. అడ్డమైన మాటలు కొందరు మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. సింహం తన గాథను తాను చెప్పుకోకపోతే, వేటగాడు చెప్పే పిట్టకథనే నిజం అనుకుంటారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు.

2లో



# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులు

- 3న సిఎం చేతుల మీదుగా ప్రారంభం
- పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన పొన్నం

**సిద్దిపేట, ప్రభాత సూర్య:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనలో భాగంగా డిసెంబర్ 3వ తేదీన హుస్నాబాద్‌లో పర్యటించనున్నారు.



2లో

## డిజిటల్ అరెస్ట్ పేరుతో
# మోసాలు

- అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం
- ఫేక్ కాల్స్ ఎత్తి సమాచారం ఇవ్వరాదు
- అనుమానం ఉటే 1930కు ఫిర్యాదు చేయాలి
- ప్రజలను అప్రమత్తం చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్



# సిమ్ లేకుండా వచ్చే కాల్స్‌కు చెక్

- కమ్యూనికేషన్ యాప్స్ కట్టడికి రంగం సిద్ధం
- సిమ్ బైండింగ్ తప్పనిసరి చేస్తూ కేంద్రం ఆదేశాలు

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య:** సైబర్ నేరగాళ్లు వెబ్, ఇతర వాట్సప్, టెలిగ్రామ్, సిగ్నల్, అర్టటై వంటి

2లో

## శ్రీలంకను అతలాకుతలం
# చేసిన దిత్వా

### వరదలకు ఇప్పటికే 123మంది మృతి



- మరికొందరి ఆచూకీ గల్లంతు
- దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటన

**కొలంబో,ప్రభాత సూర్య:** దిత్వా తుఫాను కారణంగా శ్రీలంక చిగురుటాకులా వణికింది. ఈ ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటి వరకు 123 మంది మరణించగా..

2లో



2లో

# కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృత్యువాత
- ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి
- మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన
- మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు



## ఎనర్జీ ఉంటేనే
# పెట్టుబడులు

- స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



## 1నుంచి పార్లమెంట్ శీతాకా సమావేశాలు

రాజ్‌నాథ్ అధ్యక్షతన నేడు అఖిలపక్ష భేటీ

# వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

### ముందుగా ఏటీఆర్ విమానాలు నడుపుతాం

- చురుకుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు
- అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు
- వరంగల్ పర్యటనలో మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హన్మకొండ,ప్రభాత సూర్య:** వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.

2లో



# కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

**కర్నూలు,ప్రభాత సూర్య:** కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాకట వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.. రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళు ్తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

# వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడి నుంచి ముందుగా ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం అన్నారు.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదని కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌దే పూర్తి బాధ్యత అని.. ఈ విషయంలో ఆ పార్టీది కపటనాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని.. ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా...? అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి.మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు.

# తెలంగాణలో రాజకీయ కోలాహలం

## ముగిసిన తొలిదశ నామినేషన్ల గడువు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. రాష్ట్రంలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ పక్రియ గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారంతో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. తొలి రోజే సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభించింది. రాష్ట్రవ్యాప్తంగా తొలిరోజు సర్పంచి పదవుల కోసం 3,242 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 1,821 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 4901 నామినేషన్లు దాఖలు. రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9643 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8198 నామినేషన్లు, 11502 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు అయినట్లు వెల్లడించారు.

# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి)

పలు కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. సీఎం పర్యటన దృష్ట్యా పోలీసు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో హుస్నాబాద్ పట్టణ శివారులోని ఏనె వద్ద మైదానంలోని బహిరంగ సభ ప్రాంగణాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. పోలీసులకు మంత్రి పొన్నం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ప్రజాపాలన ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన అభివృద్ధి, ఇంకా చేయాల్సిన అభివృద్ధి పనులపై ఈ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన అనేక అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రుల సహకారంతో మిగిలిన సమస్యలను ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిష్కరించి ముందుకెళ్లే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. నాలుగు జిల్లాల మధ్యలో కేంద్రంగా ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి సభకు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

# శ్రీలంకను అతలాకుతలం చేసిన దిత్వా

(మొదటి పేజీ తరువాయి)

అనేక మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో శ్రీలంక ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. వరదల వల్ల ఏర్పడిన విధ్వంసం కారణంగా తలెత్తిన అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దేశమమంతటా అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. శనివారం శ్రీలంకను దాటిన దిత్వా తుఫాను 123 మందికి పైగా ప్రాణాలను బలిగొందని, విధ్వంసం, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని ఆ దేశ అధికారులు తెలిపారు. 'దిత్వా శ్రీలంక నుండి భారత తీరం వైపు వెళ్లింది. ఈ క్రమంలో భారీ వర్షం, అధిక వేగంతో కూడిన గాలులు వీశాయి. ఈ తుఫాన్ కారణంగా ఇప్పటికే అనేక ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎంతో మంది జీవనం అస్తవ్యస్తంగా మారింది' అని వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ అతుల కరుణనాయకే మీడియాతో తెలిపారు. ఇదే సమయంలో విపత్తు నిర్వహణ కేంద్రం శనివారం ఓ ప్రకటనలో పలు విషయాలను వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయనియని తెలిపింది. 43వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ సంపత్ తెలిపారు. పోలీసులు, అధికారులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నా యన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. వందలమందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ వెల్లడించారు.

# సిమ్ లేకుండా వచ్చే కాల్స్‌కు చెక్

కమ్యూనికేషన్ యాప్స్ ద్వారా కాల్స్ చేయకుండా కట్టడికి కేంద్రం రంగంలోకి దిగింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. సిమ్ బైండింగ్‌ను తప్పనిసరి చేసింది. అంటే డివైజ్‌లో సిమ్ కార్డు ఉంటేనే యాప్ సర్వీసులను పనిచేసేలా చూడాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ సూచించింది. టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025లో భాగంగా యాప్ ఆధారిత కమ్యూనికేషన్ సేవలందించే సంస్థలకు తాజాగా డాట్ ఈ ఆదేశాలు జారీ చేసింది. కమ్యూనికేషన్ యాప్స్ దుర్వినియోగం కాకుండా నిత్యం సిమ్ కార్డుతో అనుసంధానం అయ్యేలా చూడడం ఈ రూల్ ముఖ్య ఉద్దేశం. 90 రోజుల్లో ఈ నిబంధనలను అమలు చేయాలని పేర్కొంది. కొత్త నిబందనల ప్రకారం.. కమ్యూనికేషన్ యాప్స్‌ను టెలి కమ్యూనికేషన్ ఐడెంటిఫై యూజర్ ఎంటిటీస్గా పేర్కొంటారు. యూజర్ ఏ సిమ్‌తో అయితే అకౌంట్ రిజిస్టర్ చేశారో, ఆ సిమ్ మాత్రమే ఆ ఫోన్‌లో ఉంటేనే యాప్ పని చేస్తుంది. సిమ్ తీసేస్తే లేదా ఫోన్ మార్చితే యాప్ ఆటోమాటిక్‌గా లాగౌట్ అవుతుంది. ఒకవేళ యూజర్ వెబ్ బ్రౌజర్‌లో ఈ సేవలను ఉపయోగిస్తే.. సదరు ప్లాట్‌ఫామ్ ప్రతి ఆరు గంటలకు లాగౌట్ అయ్యేలా చూడాలి. మళ్లీ సేవలు పొందాలంటే క్యూఆర్ కోడ్ ద్వారా లాగిన్ అవ్వాల్సి ఉంటుంది.ప్రస్తుతం యాప్ ఇన్‌స్టలేషన్ సమయంలోనే సిమ్‌కార్డును ధ్రువీకరించుకుంటున్నారు. ఒకవేళ సదరు డివైజ్ నుంచి సిమ్‌కార్డు తొలగించినా, డీయాక్టివేట్ చేసినా సేవలు మాత్రం కొనసాగుతున్నాయి.

# కెసిఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

(మొదటి పేజీ తరువాయి)

దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు. మహాభారతంలో పాండవులు హీరోలు.. విలన్లు కౌరవులు అని.. అలాగే రామాయణంలో హీరో శ్రీరాముడు... విలన్ రావణుడని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కథలో హీరో ఉన్నాడు... శకునులు, మారీచులు ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు అని చెప్పుకొచ్చారు. సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న కేసీఆర్ నినాదం సునామీ సృష్టించిందన్నారు. కేసీఆర్ దీక్ష విఫలం కావాలని చాలా మంది ప్రయత్నం చేశారని



ఆరోపించారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ అనే పదాన్ని ఎవరూ తుడిచివేయలేరని స్పష్టం చేశారు. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు. ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైఎలక్షన్స్‌కు రావాలంటూ సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి సవాల్ విసిరారు. సోనియా గాంధీని బలిదేవత అన్నది ఇప్పుడున్న ముఖ్యమంత్రి అని గుర్తుచేశారు. సోనియా గాంధీకి అసెంబ్లీలో ధన్యవాదాలు తెలిపిన సంస్కారి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ దొంగ దీక్ష అయితే ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విరమించమని చెప్పిందని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకుందామని దీక్షా దివస్ సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ హీరోలను విలన్లుగా చిత్రీకరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం మీద కుట్ర జరిగిందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను బాంబులు పెట్టి కూల్చివేసే ప్రయత్నం జరిగిందన్నారు. గులాంల ఎగురులాట కొంత కాలమే... వచ్చే కాలమంతా గులాబీలదే అంటూ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020- 2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్



ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

# 1నుంచి పార్లమెంట్ శీతాకా సమావేశాలు

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించ నున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలపై చర్చకు విపక్షం కసరత్తు చేస్తోంది. సర్‌తో సహా ఢిల్లీ కాలుష్యం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇకపోతే కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉండనున్నాయి.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** డిజిటల్ అరెస్ట్ పేరుతో దేశవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త రకం సైబర్ మోసాల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ యూనిట్ తాజాగా ప్రజలకు ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. ఇలాంటి మోసాలు హైదరాబాద్‌లో కూడా విస్తరిస్తున్నాయి. నకిలీ పోలీస్, సీబీఐ, ఈడీ, కస్టమ్స్, లేదా కోరియర్ కంపెనీల అధికారులుగా నటిస్తూ కాల్ చేసే మోసగాళ్లు, మనీ లాండరింగ్, టెర్రరిజం, నార్కోటిక్స్ కేసులు, ట్రాఫికింగ్ వంటి తీవ్ర నేరాల్లో కేసులు నమోదయ్యాయని చెప్పి ప్రజలను భయపెట్టి డబ్బు లాక్కోవడం ఈ స్కాం కీలక లక్ష్యంగా పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి కాల్స్ ద్వారా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. బాధితులకు వీడియో కాల్ లేదా ఫోన్ ద్వారా అరెస్ట్ చేస్తున్నాం అని నటిస్తూ, ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని, వారెంట్లు జారీ అయ్యాయని నమ్మించి మోసం చేస్తారని హెచ్చరించారు. మోసగాళ్లు తమ కుట్రను బలపరచేందుకు నకిలీ వారెంట్లు, లేఖలు వంటి కట్టుకథల డాక్యుమెంట్లు తయారు చేసి పంపిస్తారు. అనుమానం లేకుండా ఉండేందుకు కుటుంబ ప్రతిష్టకు హాని కలుగుతుందని చెప్పి ఒత్తిడి పెంచుతారు. కేసు నుండి బయటపడాలంటే భారీ మొత్తం డబ్బు సేకరించి సుప్రీం కోర్టుకు డిపాజిట్ చేయాలి అని చెప్పి వెంటనే ట్రాన్స్ఫర్ చేయిస్తారు. కుటుంబ సభ్యులకు చెప్పొద్దని హెచ్చరిస్తూ సోషల్ ఇంజినీరింగ్ పద్ధతులను వినియోగిస్తారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇస్తోంది.. డిజిటల్ అరెస్ట్ అనే దాంట్లో ఏమీ లేదు. నిజమైన పోలీసులు ఎప్పుడూ ఫోన్, లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయరు. కాలర్ స్పూఫ్ చేయబడవచ్చు కాబట్టి ఏ అధికారిక కాల్ వచ్చినా వెంటనే నమ్మేయకూడదు. పాన్, ఆధార్, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచకూడదు. అనుమానం వచ్చిన వెంటనే కాల్‌ను కట్ చేసి, కాలర్ ఇచ్చిన నంబర్లకు తిరిగి కాల్ చేయకుండా, స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ప్రభుత్వ అధికారిక హెల్ప్‌లైన్‌ద్వారా మాత్రమే ధృవీకరించాలి. మెసేజ్లు, స్క్రీన్‌షాట్లు, కాల్ లాగ్స్ వంటి సాక్ష్యాలను భద్రపరచడం కూడా చాలా ముఖ్యమని అధికారులు తెలిపారు.




# బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు.....

కొండాపూర్ ప్రభాత సూర్య : కొండాపూర్ 104 డివిజన్ హఫీజ్ పేట్ ప్రేమనగర్ బి .బ్లాక్ లో అల్లావుద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ అనే పేరు చెప్పుకుంటున్నామంటే దానికి బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ గారి వాళ్ళనే సాధ్యమైందని తెలంగాణ ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో తనకే తెలియట్లేదని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్. మాజీ మంత్రి కేటీఆర్ కోట్ల రూపాయల నిధులు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ఇచ్చారని. ఎమ్మెల్యే గాంధీ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లినప్పటి నుండి ఎన్ని కోట్ల నిధులు తెచ్చారు ప్రజల సమక్షంలో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసేవారికి కార్పొరేటర్ ఎన్నికలలో మరియు ఎమ్మెల్యే ఎన్నికలలో అవకాశాలు ఇప్పించే బాధ్యత నాదని ఎమ్మెల్యే మాధవరావు కృష్ణ రావు హామీ ఇచ్చారు . ఎమ్మెల్యే గాంధీ పై వ్యతిరేకతతో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు తిరిగిరావాలని కృష్ణారావు కోరారు. మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి చెప్పినట్టు జై తెలంగాణ అనే పదం ఎమ్మెల్యే గాంధీ నోటు వెంట రాలేదని. దానికి సాక్ష్యం మాజీ కార్పొరేటర్ సాయిబాబా అని చెప్పడం ఎంత ఆశ్చర్యంగా ఉందని . మన తెలంగాణలో ఎమ్మెల్యేగా ఉండడం ఇంకా మనం ఉండనిస్తున్నామంటే ప్రాంతీయ విభేదాలు లేకుండా. స్నేహభావంతో కలిసి ఉండాలని కెసిఆర్ ఆలోచన అని ఈ సందర్భంగా తెలిపారు . మా కార్యకర్తలను పోలీసు వారు ఇబ్బంది పెడుతు కేసులు బనాయిస్తున్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదు మా కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని పోలీసు వారికి సూటిగా చెప్పారు . అల్లావుద్దీన్ పటేల్ మాట్లాడుతూ.. కొండాపూర్ డివిజన్లో ఏ సమస్య వచ్చినా ప్రజలతోపాటు ఉంటూ వారి సమస్య పరిష్కరిస్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా. మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి. కంటెస్టెండ్ కార్పొరేటర్ రవి యాదవ్. సీనియర్ నాయకులు రంగారావు. వాల హరీష్ రావు. గంగారం సంగారెడ్డి , బాబు మోహన్ మల్లేష్. శ్రీనివాస్ గౌడ్. చందానగర్ శ్రీకాంత్ . మహిళ నాయకురాలు రోజా.డివిజన్ సీనియర్ నాయకులు సంతోష్. బాలరాజ్. లక్ష్మణ్ . మహేందర్. రాజశేఖర్ యాదగిరి. శ్రీను నాయుడు పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



# అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమలు....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో నీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శనివారం బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి శ్రీలేఖన తన ప్రదర్శనలో భక్తరామదాసు కీర్తన, అన్నమాచార్య కీర్తన, అంబ శాంభవి, రారా రాజీవ్ లోచన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీమతి జ్యోతి రెడ్డి, జ్యోతి కళాక్షేత్రం శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్లోకామాల, గణపతి, రాజశ్రీశబ్దం, బృందావన తిల్లాన, మండూకాశబ్దం, దశావతార శబ్దం, తారంగం అంశాలను తారస రెడ్డి, అదితిరి ,అక్షర, హర్షిత, తనుశ్రీ, యువశ్రీ, సర్వాణి, హాదేవి, దేవాంశ, మాన్విత, మిధున, తన్మయీ, జెస్విత, తార, చిన్మయి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# మౌలిక వసతుల కల్పన కు సహకరించాలని జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ని కోరిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ఐ.ఏ.ఎస్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం, ఖజాగుడ కుమ్మరి బస్తీ,నానక్ రామ్ గుడా , కేశవ నగర్,నేతాజీ నగర్,నల్లగండ్ల హుడా కాలనీలలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తక్షణమే నూతన రోడ్లు వేయించాలని అలాగే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు వెడల్పు కూడా చేయవలసిన అవసరం ఉందని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ని కోరడం జరిగింది.గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతం కాబట్టి, ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తారని, స్థానికుల మౌలిక వసతుల కోసం తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కార్పొరేటర్ జోనల్ కమిషనర్ కి కోరడం జరిగింది. దీనికి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే సానుకూలంగా స్పందించి ప్రస్తావించిన పనులపై తక్షణమే అంచనా వేసి తగిన నిధుల మంజూరు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు రాజు, శ్రీను, గోవిందా తదితరులు పాల్గొన్నారు.



# సుస్వరంగా నాస్వరమ్ వారి అన్నమ స్వరార్చన...

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**డా. శోభా రాజు ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నమ స్వరార్చన కార్యక్రమంలో ఈ శనివారం "నాస్వరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ లెర్నింగ్ మ్యూజిక్" గురువు "శ్రీ బి. రవి గణేష్" , వారి శిష్యులు "సిరిస్పందన, జాహ్నవి, తేజస్, సాన్వి, మధుమిత, ఆధ్య, గీతిక, నాగ లలిత, మనిదీప్, కార్తిక, తన్వి, ధన్విక, మోక్ష, కీర్తన, భావనశ్రీ తదితరులతో కలిసి సుస్వరంగా, భక్తితో స్వరార్చన చేశారు.తొలుత విష్ణు సహస్రనామ స్తోత్రం, లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం, అన్నమయ్య అష్టోత్తరం, గురు స్తుతితో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శిష్యులు తమ మధుర స్వరాలతో"గోవింద గోవింద యని కొలువరే, అన్ని మంత్రములు ఇందె, గోవిందాశ్రిత గోకుల బృందా, తిరు వీధుల మెరసి, చక్కని తల్లికి చాంగు భళా" అనే బహుళ ప్రాచుర్యం పొందిన అన్నమయ్య సంకీర్తనలను సుస్వరూపంగా ఆలపించి భక్తులను శ్రావ్యానుభూతిలో ముంచెత్తారు.దాదాపు గంటపాటు సాగిన ఈ అన్నమ స్వరార్చనలో పదిహేనుకిపైగా శిష్యులు పాల్గొని, తమ స్వర నైపుణ్యంతో భక్తుల మనసులను గెలుచుకున్నారు.అనంతరం గురువు కి, పాల్గొన్న శిష్యులకి, వాయిద్య సహకారం అందించిన కళాకారులకు, అన్నమాచార్య భావనా వాహిని పక్షాన సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్ , సంస్థ వ్యవస్థాపకులు డా. శోభా రాజు జ్ఞాపికలను అందజేస్తూ సత్కరించారు.చివరిగా, శ్రీ స్వర సిద్ధి వెంకటేశ్వర స్వామి వారికి అంగనలీరే మంగళ హారతులు సమర్పించి, విచ్చేసిన భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై పరిశీలకుల సమీక్ష

## పంచాయతీ ఎన్నికల నిర్వహణ సిద్ధతపై వివరించిన అడిషనల్ కలెక్టర్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 29 :** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల పారదర్శక నిర్వహణకు ఆయా నోడల్ అధికారులు తమ తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు కార్తీక్ రెడ్డి, రాకేష్ లు అన్నారు.జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో శనివారం నాడు గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణపై జిల్లా నోడల్ అధికారులతో సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి,మరియు వ్యయ పరిశీలకులు రాకేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన వివిధ ఏర్పాట్లను పరిశీలకులకు వివరించారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటితో ముగిసిందని, రేపటి నుండి రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుందని తెలిపారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ మేరకు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నందున, అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా, నోడల్ అధికారులకు కేటాయించిన విధుల అమలు, ఏర్పాట్ల పురోగతి గురించి పరిశీలకులు ఆయా నోడల్ అధికారులతో వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఆయా నోడల్ అధికారులు తమ తమ బాధ్యతల పరిధిలో చేపట్టిన చర్యలను పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు పలు సూచన లు చేసారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 160 వ వారం అన్నదానం



**చందానగర్ ప్రభాత సూర్య :** హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 160వ వారం అన్న ప్రసాదం స్థానికుల తో కలిసి కొండ విజయ్ కుమార్ వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హెూప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హెూప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర్ రెడ్డికి పదవి విరమణ సన్మానోత్సవము

- ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలు...
- ఉపాధ్యాయుడుగా భాస్కర్ రెడ్డి సేవలు విలువైనవి...
- మండల విద్యాధికారి గురువారావు



**చౌటుప్పల్. నవంబర్ 29. ప్రభాత సూర్య :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని,ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగులకు పదవి విరమణ ప్రతి ఒక్కరికి తప్పనిసరని చౌటుప్పల్ మండల విద్యాధికారి ఈ గురువారావు అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణ పరిధి లక్కారం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలందించిన దేశిని భాస్కర్ రెడ్డి అనురాధ ఉద్యోగ విరమణ సన్మాన మహోహెూత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఈ గురువారావు హాజరై దేశిని భాస్కర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ... దేశిని భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి విద్యార్థుల, గ్రామస్తుల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థులకు ఉన్నత జీవిత ప్రమాణాలు నేర్పేవారు గురువులని, సమాజం బాగుండాలంటే గురువుల ప్రాముఖ్యం ఎంతో ఉంటుందని తెలిపారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని అన్నారు. అంకితభావంతో పని చేసిన భాస్కర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పదవి విరమణ అనంతరం తన శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి నరసింహారెడ్డి, రాములు, నరసింహారెడ్డి, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు కోమటిరెడ్డి మాధవరెడ్డి, కార్యదర్శి విజయమ్మ, నరసయ్య, రాజిరెడ్డి, నిరంజన్ రెడ్డి, మేడి యాదయ్య, ఉమా భాస్కర్, విశ్వరూప్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విజయానికి వికలాంగత అడ్డు కాదు

## సవ్యాంగులకు దీటుగా దివ్యాంగుల ప్రతిభ.. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 29:** దివ్యాంగులు సవ్యాంగులకు దీటుగా అన్ని రంగాలలో తమ ప్రతిభను చాటుతున్నారని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వాన్ని పురస్క రించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో మహిళా, శిశు, వికలాంగుల, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య క్రీడా పోటీలను ప్రారంభించి పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ,దివ్యాంగులు సవ్యాంగులకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని రంగాలలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు. వికలాంగత విజయానికి అడ్డు కాదని, పట్టుదల ఆత్మవిశ్వాసంతో అనుకున్నది సాధించాలని ఉద్బోధించారు. ప్రభుత్వం అందరి కోసం సమాన



అవకాశాలు, సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. క్రీడలు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారిలోని ప్రతిభను వెలుగులోకి తెస్తాయని అన్నారు.కార్యక్రమంలో వివిధ క్రీడా విభాగాల్లో జిల్లా వ్యాప్తంగా వచ్చిన దివ్యాంగులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వీరికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రన్నింగ్, షాట్‌పుట్, వీల్‌చెయిర్ రేస్, ఇండోర్ గేమ్స్ తదితర విభాగాల్లో పోటీలు జరిగాయి. ఆయా పోటీలను కలెక్టర్ ప్రత్యేకంగా దగ్గరుండి పరిశీలించడంతోపాటు క్రీడాకారులను ప్రోత్సహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ లలిత కుమారి, యువజన సంక్షేమ శాఖ అధికారి ఖాసిం బే గ్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం. వసంత్ రావు, అధికారులు, కోచ్‌లు, వాలంటీర్లు,దివ్యాంగులు, జిల్లా దివ్యాంగుల అసోసియేషన్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ఓటు విలువైనది- బొమ్మరిబోయిన కేశవులు

**నల్గొండ నవంబర్ 29 ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల నగార మోగింది నవంబర్ 27న ప్రారంభమయ్యే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ డిసెంబర్ 17 నాటికి పూర్తి కానుంది. పంచాయతీరాజ్ సంస్థలు గ్రామీణ అభివృద్ధికి వెన్నుముకగా ఉంటాయి. గ్రామస్థాయిలో అమలులో ఉండే అతి ప్రాచీన పాలన వ్యవస్థ పంచాయితీ. దీన్నే స్వపరి పాలనా వ్యవస్థ , పంచాయతీరాజ్ వ్యవస్థ అని కూడా అంటారు. గ్రామ రాజ్యం ద్వారా రామరాజ్యం ఏర్పాటు చేయాలని గాంధీజీ కలలు కన్నారు .ఆయన దృష్టిలో ప్రతి గ్రామపంచాయతీ ఒక చిన్న గణతంత్ర రాజ్యం. దేశాభివృద్ధికి మూలం గ్రామ అభివృద్ధి .అందువల్ల గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీలు ఏర్పాటు చేశారు. గ్రామ స్వరాజ్యం అనేది గ్రామాలను స్వయం పాలనతో కూడిన గణతంత్రులుగా మార్చాలని మహాత్మా గాంధీ ఆలోచన. ఈ ఆలోచనను ఆచరణ పెట్టడానికి ఉద్దేశించిన ఒక వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. ఇది గ్రామీణ స్థాయిలో పాలనాధికారాన్ని వికేంద్రీకరించి స్థానిక ప్రజలు తమ స్వంత వ్యాపారాలను నిర్వహించుకోవడానికి అధికారం ఇస్తుంది. అందులో భాగంగానే గ్రామపంచాయతీలకు



ఎన్నికలు నిర్వహిస్తూ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ మొదలైంది . మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపి గాంధీ మహాత్ముడు కలలు కన్నట్టుగా గ్రామాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసి రామరాజ్యం చేసే నాయకున్ని ఎన్నుకునే బాధ్యత ఇప్పుడు ప్రతి ఒక్క ఓటర్ పైన ఉంది. అందువల్ల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవటం అత్యంత ముఖ్యం.అభివృద్ధికి అభ్యర్థికి ఓటు వేసే ముందు ఒకసారి కాలోజి మాటలు స్మరించుకోవాలి. అభ్యర్థి ఏ పార్టీ వాడో కాదు ఏ పాటీ వాడో చూడు. ఎన్నుకుంటే వెలగబెట్టడం కాదు. ఇప్పటిదాకా ఏం చేశాడు. పెట్టుకున్న టోపీ కాదు పెట్టిన టోపీ చూడు... హంసలాగా పాలను నీళ్లను విడదీసే విధంగా నిజాయితీ, అంకితభావం తో ప్రజాసేవ చేసే అభ్యర్థిని ఎన్నుకోవాలి. ఓటే సమాజానికి ఆయుధం. సరైన నాయకున్ని ఎన్నుకునే అస్త్రం. ఎన్నికలు రాగానే నాయకులు పగటి వేష గాళ్ళలా ఎన్నో జిమ్మిక్కులు చేసి మభ్య పెట్టాలని చూస్తారు. .ముఖ్యంగా మాంసం, మద్యం, కులాల మధ్య చిచ్చు పెట్టడం, ఇలాంటి ప్రలోభాలకు లొంగవద్దు. ఒకరోజు వేసే ఓటు ఐదు ఏళ్ల చీకటిని తొలగిస్తుంది. దుర్వినియోగం చేస్తే ఐదేళ్ళు చీకట్లో ఉంచుతుంది. మనల్ని బానిసలను చేస్తుంది .ప్రజాస్వామ్యంలో ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం .అది సక్రమంగా వినియోగిస్తే ప్రజాస్వామ్యం. ప్రలోభాలకు లొంగి దుర్వినియోగం చేస్తే రాక్షస రాజ్యం .ఒక్కసారి ఆలోచించండి. సమర్ధవంతమైన, నిజమైన ప్రజాసేవకున్ని ఎన్నుకోండి అని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు

# ఎన్నికలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్.. స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి.

### జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి.. ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి

### జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 29 :** ఎన్నికలు ముగిసే వరకు అందరూ అప్రమత్తంగా పనిచేయాలని ,ఆయా బృందాలు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ,వ్యయ పరిశీలకులతో కలిసి ఎఫ్ ఎస్ టి, వివి ఎస్ టి, వి ఎస్ టి ,ఎస్ ఎస్ టి, ఏఈఓల తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో స్వేచ్ఛాయుతవాతావరణంలో పారదర్శకంగా పంచాయితీ ఎన్నికలు జరిగేలా అధికారులు కృషి చేయాలనిఅన్నారు. ఆయా బృందాలు, అధికారులందరూ తమ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ మాట్లాడుతూ వ్యయ నియంత్రణలో ఏఈఓ ల పాత్ర కీలకమైనదని అన్నారు.ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలని, ఎన్నికలను ప్రభావితం చేసే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎఫ్ ఎస్ టి, వివి ఎస్ టి, వి ఎస్ టి ,ఎస్ ఎస్టి.బృందాలు ఏఈఓస్ నిర్వర్తించాల్సిన బాధ్యతలు ,విధులను వివరించారు.ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జానకి రెడ్డి, డిపిఓ సాయిబాబా,డి ఆర్ డి ఓ జ్యోతి, డీసీ ఓ, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## అయ్యప్పస్వాములకు అన్నదానం

### పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు


**మునుగోడు, నవంబర్ 29(ప్రభాత సూర్య ):** మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయములో గ్రామపంచాయతీ కీ చెందిన పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు అన్నదానం నిర్వహించారు..ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు..భక్తితో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు..అయ్యప్ప స్వాములు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచి అభ్యర్థిగా నామినేషన్ వేసిన అమ్రాది వీణ ..



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్29:** హత్నూర మండలం లోని మేజర్ గ్రామపంచాయతీ అయిన దౌల్తాబాద్ గ్రామంలో గత ఆరు నెలల నుండి స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను హక్కున చేర్చుకున్న అమ్రాది జగదీష్ .అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు దగ్గరయ్యారు. అయితే ఆయన గత ఆరు నెలల క్రితం జగదీష్ అంటే ఎవరో తెలవని వ్యక్తి కానీ పండుగ వేళల్లో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు దగ్గరయ్యారు. సర్పంచ్ ఎన్నికలవేళ యువతను ఏకం చేసి తాను కూడా ఎన్నికలకు సిద్ధమే అంటూ సైరను ఊదాడు. అనుకున్నది అనుకున్నట్లే దౌల్తాబాద్ గ్రామపంచాయతీ అభ్యర్థిగా తన భార్య వీణను రంగంలోకి దింపి నామినేషన్ వేయించారు. ఈ పంచాయతీ ఎన్నికల బరిలో ఇప్పటికే ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులు పోటీలో నిలబడగా జగదీష్ సతీమణి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీకి దించారు. ఈ ఎన్నికల్లో గ్రామస్తులు తన భార్యను దీవించి దౌల్తాబాద్ సర్పంచిగా గెలిపించవలసిందిగా ఆయన వేడుకుంటున్నాడు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి కుంచం వెంకట కృష్ణ



**నర్సింహాలగూడెం,నవంబర్ 29, ప్రభాత సూర్య:-** రాష్ట్రంలో ప్రజా సమస్యలపై నిరంతరం పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను స్థానిక ఎన్నికలలో గెలిపించాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ అన్నారు.నర్సింహాలగూడెం గ్రామం లో స్థానిక సిపిఎం పార్టీ అమరవీరుల భవనంలో పార్టీ ముఖ్యులతో సమావేశమై మాట్లాడారు.మునగాల పరగాణ లో అనేకమంది పేద ప్రజల కోసం ప్రాణాలు త్యాగం చేసిన చరిత్ర ఉంది అన్నారు. అలాంటి చరిత్ర గల మునగాల పరగాణ లో కమ్యూనిస్ట్ ల అభ్యర్థులను గెలిపించుకుంటే ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తారని కొనియాడారు.మతోన్మాద బిజెపిని స్థానిక ఎన్నికలలో ఓడించాలని పిలుపునిచ్చారు.మునగాల పరగాణ ప్రజలంతా సిపిఎం వైపు ఉన్నారు అని తెలిపారు. ఈ సమావేశం లో మాజీ సర్పంచ్ జుకలాంటి కొండారెడ్డి, మారం వెంకట్ రెడ్డి, నందిపాటి శేఖర్, గ్రామ సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి మొగిలి చర్ల సీతారాములు, సోమపంగు గురయ్య,కొప్పుల నారాయణ,ఉబ్బపెల్లి సత్యనారాయణ, సూర్యనారాయణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ సొంతూరులో సర్పంచ్ ఏకగ్రీవం

### పోటీచేసే వారి నుంచి ఒకరిని ఎన్నుకోవాలని నిర్ణయం

సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లె సర్పంచ్ ఏకగ్రీవమైంది.. ఎస్సీకి రిజర్వ్ అయిన కొండారెడ్డిపల్లె సర్పంచ్ పదవికి 15 మంది పోటీ పడ్డారు. చివరికి సర్పంచ్ ఎన్నికను గ్రామ పెద్దలు ఏకగ్రీవం చేశారు.. 15 మందిలో ఒకరి పేరును సీల్డ్ కవర్‌లో ప్రకటించనున్నారు. ఎవరి పేరు వచ్చినా గ్రామం మొత్తం సమిష్టిగా ఆ నిర్ణయాన్ని గౌరవించాలనేది గ్రామ నాయకత్వం అభిప్రాయంగా చెబుతున్నారు. మరోవైపు.. మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు నేటితో పూర్తయ్యింది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించినట్టు అధికారులు తెలిపారు. గురువారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తుండగా శుక్రవారం సర్పంచి పదవులకు 4,901 నామినేషన్లు వచ్చాయి.

# వచ్చే నెల 21న జరిగే జాతీయ లోకాదాలను సద్వినియోగం చేసుకోండి

## సంగారెడ్డి జిల్లా జడ్జి భవాని చంద్ర



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 29:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఈ రోజు జిల్లా కోర్ట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 21-12-2025న జరగబోయే జాతీయ లోకఅదాలత్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, సమన్వయ చర్యలు, కేసుల గుర్తింపు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశానికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి-కమ్-చైర్‌పర్సన్, జిల్లా న్యాయ సేవా అధికారం జి. భవాని చంద్ర అధ్యక్షత వహించగా, జిల్లా న్యాయ సేవా అధికారి కార్యదర్శి బి. సౌజన్య కూడా పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా పోలీసు కార్యాలయ ప్రతినిధులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, కోర్టు లైజన్ అధికారులు, జిల్లా న్యాయ సేవా అధికార సిబ్బంది పాల్గొన్నారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ, లోకఅదాలత్ ప్రజలకు వేగవంతమైన, తక్కువ వ్యయంతో మరియు సయోధ్య పద్ధతిలో న్యాయం అందించే వేదిక అని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు శాంతియుత పరిష్కారం లభించడం లోకఅదాలత్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పోలీసు శాఖ సహకారం వల్ల సమాజంలో న్యాయ అవగాహన పెరిగి, వివాదాలు సయోధ్య పద్ధతిలో పరిష్కారం పొందుతాయని గమనించారు. చైర్‌పర్సన్ పోలీసు అధికారులకు సూచిస్తూ, ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో సయోధ్య సాధ్యమైన కేసులను ముందుగానే గుర్తించి వాటి జాబితాలు సిద్ధం చేయాలని, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, చిన్నపాటి వివాదాలు, కుటుంబ సంబంధిత మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులను ప్రాధాన్యతగా గుర్తించాలని అన్నారు. మహిళా, కుటుంబ, పొరుగు లేదా సామాజిక వివాదాల విషయంలో ముందుగా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం సాధ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, లైజన్ అధికారి సమన్వయ బిందువుగా వ్యవహరించి కేసుల వివరాలు, పక్షాల సమాచారం,కేసు స్థితి గురించి కోర్టు న్యాయ సేవా అధికారికి తక్షణం తెలియజేయాలని సూచించారు. ప్రజలకు లోకఅదాలత్ సౌకర్యాలు, ప్రయోజనాలు, సయోధ్య ద్వారా లభించే న్యాయం గురించి అవగాహన కల్పించడం పోలీసు శాఖ బాధ్యత అని ఆమె గుర్తు చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను లోకఅదాలత్‌లో తమ కేసులు పరిష్కరించుకోవడానికి ప్రోత్సహించాలని అన్నారు. చైర్‌పర్సన్ పోలీసు శాఖ సహకారం లేకుండా లోకఅదాలత్ విజయవంతం కాదని స్పష్టం చేశారు. అందువల్ల అన్ని స్థాయిలలో సమన్వయం, క్రమశిక్షణ ప్రజా ప్రయోజనం దృష్ట్యా కృషి చేయడం అత్యవసరమని తెలిపారు. ఆమె ప్రత్యేక లోకఅదాలత్‌లో చెక్కు బౌన్స్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, పెండింగ్ సివిల్ సూట్లు, కుటుంబ వైవాహిక వివాదాలు, మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులు, బ్యాంకు రికవరీ ఇతర సయోధ్య సాధ్యమైన కేసులను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వివరించారు. చైర్‌పర్సన్ పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి కేసు సయోధ్య ద్వారా పరిష్కారం పొందితే అది రెండు పక్షాలకూ లాభదాయకం అవుతుందని, ప్రజల న్యాయ సమస్యలను కోర్టు వరకు రాకుండానే శాంతియుత పద్ధతిలో పరిష్కరించడం ద్వారా సమాజంలో న్యాయం నమ్మకం బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రత్యేక లోకఅదాలత్ విజయవంతం కావడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులు గరిష్ఠంగా సయోధ్య సాధ్యమైన కేసులను గుర్తించి లోకఅదాలత్‌కు పంపించేందుకు ప్రజా అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. చివరగా చైర్‌పర్సన్ పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లా న్యాయ సేవా అధికారం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ప్రజలు తమ కేసులు లోకఅదాలత్‌లో సయోధ్య పద్ధతిలో పరిష్కరించుకోవాలనుకుంటే, జిల్లా న్యాయ సేవా అధికారం, సంగారెడ్డి కార్యాలయాన్ని లేదా సంబంధిత కోర్టు న్యాయ సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చునని తెలిపారు.

# తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా దీక్ష దివాస్

### నాలుగు కోట్ల తెలంగాణ స్వరాష్ట్ర కలను సహకారం చేసింది కేసీఆర్

### తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించి ఈ రాష్ట్రానికి అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది

### తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు





**కూకట్ పల్లి, నవంబర్ 29 (ప్రభాత సూర్య) :** తెలుగు విశ్వవిద్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమాన్ని రాష్ట్రబిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి వరికుప్పల వాసుదేవులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై అకుంఠిత దీక్ష, దృఢ సంకల్పం తో కేసీఆర్ చేపట్టిన దీక్షా దివస్ కార్యక్రమాన్ని స్మరించుకోవడం కోసం ఈరోజు తెలుగు విశ్వవిద్యాలయం బి ఆర్ ఎస్ వి విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, ఇతర విద్యార్థి నాయకులు కెసిఆర్ చిత్రపటానికి అమరవీరుల స్తూపం చిత్రపటానికి పుష్పాభిషేకం చేశారు. తదనంతరం తెలంగాణ తల్లి విగ్రహ రూపశిల్పి విశ్వవిద్యాలయం అధ్యాపకులు బివిఆర్ చారి ప్రారంభం ఉపన్యాసం ఇచ్చారు. బివిఆర్ చారి మాట్లాడుతూ కిషోర్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి దీక్షా దివస్ పేరుతో ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారని, ఆ దీక్ష ఫలితంతోనే నేడు తెలంగాణ స్వరాష్ట్రం సాధ్యమైందని, అదేవిధంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపశిల్పనకు కేసీఆర్ సలహా సూచనల మేరకు స్వయంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించి ఈ రాష్ట్రానికి అందించాలని వారు గుర్తు చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు మాట్లాడుతూ కేసీఆర్ 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను అకుంఠిత దీక్ష పట్టుదలతో పట్టు విడవకుండా కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో 2009 నవంబర్ 29 నాడు దీక్షా దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దీక్ష దివస్ కార్యక్రమం మొదటినుంచి ఉమ్మడి ఆంధ్ర పాలకులు అడ్డంకులు సృష్టించిన అకుంఠిత దీక్షతో పట్టు విడవకుండా ఆమరుణ నిరాహార దీక్షను కొనసాగించడంతో, విద్యార్థి నాయకుల ఆత్మబలిదానంతో ఢిల్లీ పెద్దలు దిగొచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రకటనను చేశారని తెలిపారు. నాలాంటి విద్యార్థి నాయకులు లాటి దెబ్బలు లెక్కచేయకుండా ఆనాడు కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష కు మద్దతుగా నిలిచామని గుర్తు చేసుకున్నారు. సభాధ్యక్షత వహించిన బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి వరికుప్పల వాసు మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయంలో దీక్ష దివస్ కార్యక్రమం జరుపుకోవడం గర్వంగా ఉందని ఈ దీక్ష దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దుధిమెట్ల బాలరాజు యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు





## కురంపల్లి గ్రామ సర్పంచి అభ్యర్థిగా నామినేషన్ - బొల్లం లింగయ్య యాదవ్

**నల్గొండ నవంబర్ 28 ప్రభాత సూర్య :** కనగల్ మండలం కురంపల్లి గ్రామపంచాయతీ సర్పంచి అభ్యర్థిగా గ్రామ ప్రజల ఆశీర్వాదంతో, కాంగ్రెస్ పార్టీ దీవెనలతో శనివారం బొల్లం లింగయ్య యాదవ్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉంటానని,ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా పని చేస్తానని, తప్పకుండా కురంపల్లి గ్రామ సర్పంచిగా అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొందుతానని ఆశాభావం వ్యక్తం చేశారు.





## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన సాధారణ పరిశీలకులు: కార్తీక్ రెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 29 :** గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా పంచాయితీ ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి అధికారులకు సూచించారు.శనివారం జిల్లా పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి, జడ్పీ సి ఈ ఓ జానకి రెడ్డి, హౌసింగ్ పీడీ చలపతిరావుతో కలిసి కాశీపూర్,కంది రైతు వేదికలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను,నామినేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించి వచ్చిన నామినేషన్ల దరఖాస్తు వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీ ఓ. పాల్గొన్నారు.

# స్తానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ సత్తా చాటాలి..

## ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్29:** స్తానిక ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గంలో సత్తా చాటాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం కౌడిపల్లి మండల కేంద్రం లోని లక్ష్మీ నరసింహ గార్డెన్ లో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు.బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదన్నారు.తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటూ మీకు అండగా ఉంటానని కార్యకర్తలకు ఆమె బరోసా కల్పించారు. అధికార కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండకడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె సూచించారు.ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలు ఇచ్చి విస్మరించిందన్నారు. ఇందిరమ్మ చీరలు ఒక నాటకమన్నారు.సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ప్రభుత్వం మాట తప్పిందన్నారు.ఇప్పటికీ రైతు భరోసా పూర్తి స్థాయిలో ఎవరికి రాలేదన్నారు.అదేవిధంగా చాలా మంది రైతులకు రుణ మాఫీ కాలేదన్నారు.కాబట్టి స్తానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ బల పరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,బి ఆర్ ఎస్ యువ నాయకులు సంతోష్ రెడ్డి,కౌడిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్,మాజీ ఎంపీ పి రాజు గౌడ్,మాజీ జెడ్పీ టి సి అమర్ సింగ్,మాజీ ఎంపీ పి వైస్ ప్రెసిడెంట్ నవీన్ గుప్తా,తదితరులు పాల్గొన్నారు.





# నర్సాపూర్లో అదృశ్యమైన తల్లి కూతురు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 29 :** నర్సాపూర్ మండలం తుజాల్పూర్ గ్రామ పరిధిలోని వసురాం తాండకు చెందిన తల్లి కూతుర్లు అదృశ్యమయ్యారు. నర్సాపూర్ ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వసురం తాండకు చెందిన దేవాదత్ రాము ఆటో నడిపిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. శుక్రవారం నాడు తన భార్య దేవదత్ కావేరి( 22) దమ్ము వస్తుందని తన భర్తకు తెలపడంతో తన భార్య కూతురును తీసుకొని నరసాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారని పోలీసులు తెలిపారు. అక్కడ వైద్యుడికి చూపించి మందులు ఇప్పించి తాను ఆటో కిరాయిల్లో హైదరాబాద్కు వెళ్లాడు తిరిగి సాయంత్రం కూడా తన భార్య కూతురు ఇంటికి రాలేదని భార్య ఫోన్కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చిందని చుట్టుపక్కల ఇండ్లలో బంధువుల ఇంటి వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు దీంతో పోలీసులను ఆశ్రయించాడు. రాము ఫిర్యాదు మేరకు నర్సాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం

### రాత్రి 9 అయిన పూర్తికాని నామినేషన్లు

### దౌల్తాబాద్ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ సతీమణి నామినేషన్





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 29:** హత్నూర మండలంలో మొదటి విడత ఎన్నికల్లో భాగంగా నేడు నామినేషన్లు ముగిశాయి. మండలంలోని వివిధ క్లస్టర్లలో రాత్రి 9 గంటల సమయం పూర్తయిన నామినేషన్లు కొనసాగుతూనే ఉన్నాయి. మండలంలోని ఆయా గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ మెంబర్లు నామినేషన్ దాఖలు చేశారు. కాగా దౌల్తాబాద్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కొన్యాల వెంకటేశం సతీమణి నామినేషన్ వేశారు. అలాగే మంగాపూర్ గ్రామం నుండి రమేష్, నస్తీపూర్ గ్రామం నుండి వరిగుంతం సువర్ణ, దేవులపల్లి గ్రామం నుండి మల్లేశం, దౌల్తాబాద్ గ్రామం నుండి బిట్ల మహేష్, వార్డు మెంబర్లుగా తోట రఘు, నాగేష్, వరిగుంతం సంగీత, ప్రవళిక తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో డాక్టర్

### అధికా లాభాల పేరుతో ఉన్నది ఊడ్చివేత

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ఓ డాక్టర్ సర్వం పోగట్టుకున్నాడు. మోసాలను అడ్డుకునేందుకు పోలీసులు ఎన్నో రకాలు చర్యలు తీసుకున్నప్పటికీ సైబర్ నేరగాళ్లు కొత్త పద్దతుల్లో దూసుకుపోతున్నారు. ప్రజలను మోసం చేస్తూ భారీగా డబ్బులను కొట్టేస్తున్నారు. తమ మాయ మాటలతో ప్రజల బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను ఈజీగా సొంతం చేసుకుంటున్నారు. యాప్లను, కొత్త లింక్లను ఓపెన్ చేయొద్దని, ఓటీపీలు చెప్పవద్దని పోలీసులు పదే పదే చెబుతున్నారు. అయినా కూడా సైబర్ నేరగాళ్లు రోజుకో రకం మోసాలకు తెరతీస్తున్నారు. తాజాగా తెలంగాణలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ఓ డాక్టర్..సైబర్ నేరగాళ్ల వలలో పడి పెద్ద మొత్తంలో నగదును పోగుట్టుకున్నాడు. హైదరాబాద్కు చెందిన ఓ డాక్టర్ను సైబర్ కేటుగాళ్లు ఎంతో ఈజీగా ట్రాప్ చేశారు. పెట్టుబడుల పేరుతో దాదాపు రూ.14 కోట్లను స్వాహా చేశారు. సదరు నేరగాళ్లు డాక్టర్ను సోషల్ మీడియా ద్వారా సంప్రదించారు. మోనిక మాధవన్ పేరుతో ఫేస్బుక్లో డాక్టర్కు మెసేజ్ చేశారు. ఆపై నకిలీ ట్రేడింగ్ వెబ్సైట్ లింక్ పంపించారు నేరగాళ్లు. చాలా పెద్ద మొత్తంలో లాభాలు వచ్చాయని డాక్టర్ను నమ్మించారు. అయితే డబ్బు విత్ డ్రా చేయాలంటే ట్యాక్స్ కట్టాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. మొదట డాక్టర్ దానిని పట్టించుకోకపోవడంతో ట్యాక్స్ పే చేయాల్సిందే అంటూ అతడిపై సైబర్ నేరగాళ్లు తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు. ఇక డబ్బులు భారీగా వస్తాయన్న భ్రమలో డాక్టర్ కూడా వచ్చే డబ్బు కోసం ఉన్న డబ్బును సైబర్ నేరగాళ్లకు సమర్పించుకున్నాడు. తాను ట్యాక్స్ పే చేసినప్పటికీ అవతలి నుంచి ఎలాంటి నగదు రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించాడు. వెంటనే సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన సైబర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాక్టర్కు వచ్చిన మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చింది?... ఎవరు పంపారు? అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఏది ఏమైనా సైబర్ నేరగాళ్ల వలలో పడి భారీ మొత్తంలో నగదును పోగుట్టుకోవద్దని ప్రజలకు సైబర్ పోలీసులు మరోసారి హెచ్చరించారు.

# ఆస్ట్రేలియన్ పౌరులని ఛేదించే, అంతర్జాతీయ ఫేక్ కాల్ సెంటర్ నిర్వహిస్తున్న వ్యక్తులు అరెస్ట్......

## సైబర్ క్రైమ్ పోలీసులతో పాటు సైబరాబాద్ ఎస్ ఓ టి బాలానగర్ బృందం.....







**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**సైబరాబాద్ కమిషనరేట్లోని సైబర్ క్రైమ్ పోలీసుల సహకారంతో బాలానగర్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్, మాదాపూర్ పీఎస్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ, మాదాపూర్లో అంతర్జాతీయ ఫేక్ కాల్ సెంటర్ను నిర్వహిస్తున్న తొమ్మిది మంది (09) వ్యక్తులను పట్టుకున్నారు. కీలక నిందితులు ప్రవీణ్, ప్రకాష్లు కోల్కతాకు చెందిన వ్యక్తులను కాల్ సెంటర్లో పని చేసేందుకు నిశ్చితార్థం చేసుకున్నట్లు విచారణలో తేలింది. ఆస్ట్రేలియన్ పౌరులకు కాల్స్ చేసి మోసగాళ్లు వారి బ్యాంకు ఖాతాల నుండి ఆస్ట్రేలియాలో నివసిస్తున్న భారతీయ పౌరులకు చెందిన వివిధ ఆస్ట్రేలియన్ ఖాతాలకు పెద్ద మొత్తంలో డబ్బును బదిలీ చేయడంతో మోసగాళ్లతో ఆపరేషన్ అధునాతనమైనది. ఈ అక్రమంగా సంపాదించిన నిధులు హవాలా ఛానెల్లు, క్రిప్టోకరెన్సీ లావాదేవీలు మరియు ఇతర రహస్య మార్గాలతో సహా బహుళ పద్ధతులను ఉపయోగించి భారతదేశానికి మళ్లించబడ్డాయి. రెండేళ్ల వ్యవధిలో మోసగాళ్లు విజయవంతంగా కూడబెట్టి రూ. అనుమానం లేని బాధితుల నుండి 8-10 కోట్లు, ప్రధానంగా ఆస్ట్రేలియా పౌరులను లక్ష్యంగా చేసుకుంది. ప్రధాన నిందితులు ఖమ్మం జిల్లాకు చెందినవారు మరియు బంధువులు, రైడ్జ్ ఐటీ సొల్యూషన్స్ పేరుతో అంతర్జాతీయ నకిలీ కాల్ సెంటర్ను 2024లో స్థాపించారు. వారు ఏడుగురి (07) మందిని కోల్కతా నుండి హైదరాబాద్కు తీసుకువచ్చి, మాదాపూర్లో ఉంచి, ఆస్ట్రేలియన్ పౌరులకు మోసపూరిత కాల్లు చేయడానికి శిక్షణ ఇచ్చారు. నిందితులు ఆస్ట్రేలియాలో చదువుతున్న భారతీయ విద్యార్థుల నుంచి బ్యాంకు ఖాతాలను సేకరించి, విదేశాల్లోని బాధితుల నుంచి అక్రమంగా పొందిన నిధులను ఈ ఖాతాలను ఉపయోగించుకుంటున్నారు. నిందితులు గణేష్ మరియు కేశవ్, ఖమ్మం జిల్లాకు చెందిన మరియు ప్రవీణ్ పొరుగు గ్రామ నివాసితులు, రోజువారీ కార్యాలయ కార్యకలాపాలను నిర్వహించేవారు మరియు మాదాపూర్లో కోల్కతా ఉద్యోగుల బస మరియు కదలికను సులభతరం చేశారు. విచారణలో ప్రవీణ్ మరియు అతని బృందం ఇంకా గుర్తించబడని మరొక సమూహం నుండి "లీడ్లు" అందుకున్న ఒక సమన్వయ అంతర్జాతీయ సైబర్-మోసం బహిర్గతమైంది. ఈ సమూహం ఆస్ట్రేలియన్ పౌరులకు నకిలీ పాప్-అప్లు/ఇమెయిల్లను పంపింది, వారి కంప్యూటర్ రాజీపడిందని తప్పుగా పేర్కొంది. పాప్-అప్లో "కస్టమర్ కేర్" ఫోన్ నంబర్ ఉంది. బాధితురాలు ఆ నంబర్కు కాల్ చేయగా, ఎక్స్-లైట్ అప్లికేషన్ ద్వారా నేరుగా మాదాపూర్లోని నిందితులు నిర్వహిస్తున్న నకిలీ కాల్ సెంటర్కు కాల్ వచ్చింది.

**నిండితుడు చేసే విధానం**

1. ఏ ని డెస్క్ అప్లికేషన్ని ఉపయోగించి వారి కంప్యూటర్లకు రిమోట్ యాక్సెస్ను అనుమతించమని బాధితులను ఒప్పించారు.

2. బాధితుల ఆన్లైన్ బ్యాంకింగ్ ఖాతాలకు యాక్సెస్ పొందింది.

3. ఆస్ట్రేలియాలో నివసిస్తున్న భారతీయులకు చెందిన ఆస్ట్రేలియన్ బ్యాంకు ఖాతాలకు అక్రమంగా పెద్ద మొత్తంలో నగదు బదిలీ చేసింది. తర్వాత హవాలా, క్రిప్టోకరెన్సీ మరియు ఇతర రహస్య మార్గాల ద్వారా నిధులను భారతదేశానికి మళ్లించారు. ఈ దాడిలో నిందితుడి కార్యాలయ మొబైల్ ఫోన్లో భద్రపరిచిన 45 ఆస్ట్రేలియన్ బ్యాంక్ ఖాతాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత రెండేళ్లుగా ప్రవీణ్ మరియు అతని బృందం వందలాది ఆస్ట్రేలియన్ బ్యాంక్ ఖాతాలను మోసపూరితంగా సంపాదించి, దుర్వినియోగం చేసినట్లు బలంగా అనుమానిస్తున్నారు. వైవీఎస్ సుధీంద్ర, డీసీపీ, ఎస్బీ అండ్ ఐ/సీ సైబర్ క్రైమ్స్, సైబరాబాద్, పి.శోభన్ కుమార్, డీసీపీ ఎస్ఓటీ, మాదాపూర్, సైబరాబాద్, ఎ. విశ్వ ప్రసాద్, అడిల్ డీసీపీ ఎస్ఓటీ మేడ్చల్, సైబరాబాద్ పర్యవేక్షణలో ఈ బృందాలు పనిచేశాయి. నిందితులను పట్టుకోవడంలో శివకుమార్, ఇన్స్పె, ఎస్ఓటీ బాలానగర్ టీమ్, శివప్రసాద్, పోలీస్ ఇన్స్పె, సైబర్ క్రైమ్స్ టీమ్ తీవ్రంగా శ్రమించారు. ఎన్ఆర్ఐ తల్లిదండ్రులు మరియు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మరియు వారి అంతర్జాతీయ బ్యాంకు ఖాతాలను ఎవరైనా వ్యక్తులు లేదా ఏజెన్సీలతో విక్రయించడం లేదా పంచుకోవడం మానుకోవాలని సైబరాబాద్ పోలీసులు సూచిస్తున్నారు. ఇటువంటి కార్యకలాపాలు చట్టవిరుద్ధం మరియు తీవ్రమైన చట్టపరమైన పరిణామాలకు దారితీయవచ్చు, ఎందుకంటే ఈ ఖాతాలు తరచుగా సైబర్ మోసం, మనీలాండరింగ్ మరియు ఇతర నేర కార్యకలాపాలకు దుర్వినియోగం చేయబడతాయి. సైబర్ మోసాలు, అనుమానాస్పద ఆర్థిక కార్యకలాపాలు, నకిలీ కాల్ సెంటర్లు లేదా ఆన్లైన్ స్కామ్లకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని డయల్ 1930 లేదా సైబరాబాద్ వాట్సాప్ నంబర్ 9490617444 ద్వారా పోలీసులకు తెలియజేయాలని పౌరులను అభ్యర్థించారు. వారి గుర్తింపు ఖచ్చితంగా గోప్యంగా ఉంచబడుతుంది.

# 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

### ఆనాటి రోజులు గుర్తు చేసుకున్న కెటిఆర్, హరీష్

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక మలుపుగా నిలిచిన రోజు 2009 నవంబర్ 29 అని అన్నారు. రాష్ట్ర సాదనకు 16 ఏండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు నాంది పలికిందని అన్నారు. తెలంగాణ గమ్యాన్ని మార్చిన చారిత్రాత్మక రోజు అని తెలిపారు.కరీంనగర్లో కేసీఆర్ను అరెస్టు చేసిన సమయంలో ప్రజల్లో నుంచి వచ్చిన ఆగ్రహ జ్వాలలు తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపు ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు అప్పటి పరిస్థితులను గుర్తుచేస్తూ ఆనాడు కరీంనగర్లో తీసిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ నేత హరీశ్రావు గుర్తుచేసుకున్నారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని.. సరికొత్త చరిత్రకు నాంది పలికిందని..



తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందని తెలిపారు. 'రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసీఆర్ది అని కొనియాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్ది అని అన్నారు.పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్ది అని హరీశ్రావు అన్నారు. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్ అని అన్నారు. నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రమే లేదని స్పష్టం చేశారు.దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యమని హరీశ్రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కేసీఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు నా గుండెలో పదిలంగా ఉన్నాయని.. జై తెలంగాణ అని నినదీస్తున్నాయి.. తెలంగాణ స్ఫూర్తిని నిత్యం రగిలిస్తున్నాయని అన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ దీక్షా దివస్

### సిద్ధిపేటలో హరీష్ రావు బైక్ ర్యాలీ

### తెలంగాణ భవన్లో కెటిఆర్ నివాళి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు దీక్షా దివస్ను ఘనంగా జరుపుకున్నారు. సిద్ధిపేటలో అంబేద్కర్ విగ్రహానికి హరీశ్రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్లోనూ దీక్షా దివస్ను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ భవన్కు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలో మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం మాట్లాడుతూ.. కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడ్డారని పేర్కొన్నారు.

# పత్తి రైతులపై నిబంధనల కత్తి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు చిత్తవుతున్నారు. రైతులు ఆనందంగా తమ పంటలను అమ్ముకున్నా మన్న భరోసాలో లేరు. ధాన్యం ఏదైనా దైన్యంగానే గడుపుతున్నారు. ముఖ్యంగా తెల్లబంగారం పండిస్తున్న రైతులు తెల్లమొహం వేయాల్సి వస్తోంది. పత్తి కొనుగోలులో రైతులకు సిసిఐ నిబంధనలు తీవ్ర ప్రతిబంధకం గా మారాయి. అమెరికా టారిఫ్ యుద్ధం నేపథ్యంలో భారత రైతుల ప్రయోజనాలను ఎట్టిపరిస్థితుల్లో కాపాడి తీరుతానని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ పత్తిపై దిగుమతి సుంకాన్ని 11 శాతం నుంచి సున్నాకు తగ్గించడం రైతుకు చివరి శరాఘాతమైంది. దీని ఫలితంగా అమెరికా, బ్రెజిల్ నుంచి విదేశీ పత్తి వరదలా వచ్చిపడుతుంటే స్వదేశీ పత్తి ధర లేక వెలవెలబోతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కొనుగోళ్ల సమస్యపై పూర్తి అలసత్వం చూపుతున్నాయి. సీసీఐ రెండుసార్లు టెండర్లు పెడితే మిల్లుల యాజమాన్యాలు ఎగ్గొట్టాయి. దాంతో విధిలేక మూడోసారి పిలవాల్సి వచ్చింది. వీటన్నిటి ఫలితంగా సిరులు తెస్తుందనుకున్న తెల్ల బంగారం రైతుల నడ్డి విరుస్తోంది. ఆశలు కోల్పోయిన పత్తి రైతులు పంటలను తగులబెడుతున్నారు. అన్నిరకాలుగా ఆశలు అడుగంటడంతో పత్తి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సి వచ్చింది. ప్రైవేటు వ్యాపారుల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే ప్రేమలో లేశమైనా రైతుల మీద చూపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. పత్తి విక్రయానికి అనేక ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఇ-క్రాప్‌లో నమోదు నమోదై ఉండాలి. దీంతోపాటు రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద పేరు నమోదు చేసుకోవాలి. సిఎం యాప్, కపాస్ కిసాన్ యాప్‌లో పేర్లు నమోదు చేశాక సమీప కొనుగోలు కేంద్రంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకొని వెళ్లాలి. ఎనిమిది శాతం నుంచి 12 శాతం తేమ ఉంటే మూడు కేజీలు తరుగు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. 12 శాతం మించి తేమ ఉంటే కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల పత్తిని అమ్ముకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎకరాకు ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనాలన్న నిబంధన రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఎకరాకు గరిష్ఠంగా 12 నుంచి 15 క్వింటాళ్లు దిగుబడి వచ్చే అవకాశం ఉండగా, మొత్తం దిగుబడిలో సగం కొనుగోలు చేస్తే మిగతా పత్తి ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమ శాతం ఎనిమిది నుంచి 12 శాతం వరకు ఉన్నా కనీస మద్దతు ధర రూ.8,110 ఇవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. అంతే కంటే ఎక్కువగా తేమ శాతం ఉంటే కొనుగోలు చేయడం లేదు. ఆరబెట్టి తీసుకురావాలని అధికారులు తెగేసి చెప్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతోపాటు ప్రస్తుతం మంచు కురుస్తున్నందున 15 నుంచి 18 శాతం వరకు తేమ శాతం ఉన్నా అనుమతించాలని రైతులు కోరుతున్నారు. ఆరబెట్టుకునేందుకు తగిన స్థలం లేదని చెప్తున్నారు. పత్తి కొనుగోలుకు కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలనే నిబంధనను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇలా రైతన్నలను అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలతో మభ్య పెట్టడం తప్ప క్షేత్రస్థాయి



సమస్యలను పట్టించుకోవడం లేదు.. ఏ సాయం అందకపోయినా, సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని, ఆరుగాలం కష్టపడి పంట పండించి అమ్ముదామని మార్కెట్‌కు పోతే కొనేవారు కరువు. దీని ఫలితంగా అన్నదాతలు, మరీ ముఖ్యంగా పత్తి రైతులుచిత్తవుతున్నారు. మద్దతు ధర అస్థిరంగా ఉండటం, ప్రకటించిన ధర కూడా ఇవ్వకపోవడం రైతులపాలిట శాపంగా మారుతున్నది. ఇటు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి, అటు కేంద్రప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి కారణంగా పత్తి రైతు పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యింది. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర

ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ అడుగడుగునా కొర్రీలు వేస్తున్నది. గతేడాది మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 కాగా రైతుకు దక్కింది రూ.5,500 మాత్రమే. అంటే రూ.2,000 కోత కింద పోయింది. ఈ ఏడాది మద్దతు ధర రూ.8,100కు పెంచినట్టు చెప్తున్నప్పటికీ రైతు చేతికి వచ్చేది రూ.6,000 మాత్రమే. సీసీఐ స్వయంగా మద్దతు ధర పూర్తిగా చెల్లించనప్పుడు ప్రైవేటు వ్యాపారి మాత్రం ఎలా చెల్లిస్తాడని రైతులు వాపోతున్నారు. గతంలో పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకల నివారణకు సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో పత్తి కొనుగోళ్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. టెండర్ల ప్రక్రియకు బ్రేకులు పడి పత్తి రైతు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విలవిలలాడుతున్న పత్తి రైతుకు యాప్ రూపంలో మరో గండం వచ్చిపడింది. కపాస్ కిసాన్ యాప్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతామని సీసీఐ షరతు పెట్టింది. చాలామంది రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా రాష్ట్రమంతటా, ముఖ్యంగా పత్తిరైతులు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. దీంతో రిజిస్ట్రేషన్ నుంచి అమ్మకం దాకా సమస్యలు వెన్నాడాయి. యాప్ కనెక్ట్ కాకపోతే ప్రైవే టు వ్యాపారులే గతి అనే పరిస్థితి నెలకొన్నది. ఈలోగా వానలు, వరదలు ముంచెత్తడంతో పత్తిబేళ్లు తడిసి అసలుకే ఎసరు వస్తున్నది. ఇంకోవైపు ఎకరాకు సగటున 13 క్వింటాళ్లు కొంటామన్న సీసీఐ చివరి నిమిషంలో చెప్పాపెట్టకుండా ఎకరాకు 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతుల నెత్తిన పిడుగుపడింది. తేమ శాతం ఎక్కువగా ఉందనో, రంగు మారిందనో ఇష్టారాజ్యంగా ధర చెల్లిస్తున్నారు. ఇప్పుడు 12 శాతం ఉంటేనే నాసిరకం అంటూ ధర తగ్గిస్తున్నారు. పంట దిగుబడి సమయంలో, మార్కెట్‌కు తరలించే సమయంలో వర్షాలు, తుఫానులు రావడం తెలిసిందే. తద్వారా తేమశాతం కొంచెం పెరగడమూ సహజమే. ఈ నేపథ్యంలో రైతు పట్ల కనీస సానుభూతితో వ్యవహరించకుండా కొర్రీలతో చుక్కలు చూపించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఇతర రాష్ట్రాల్లోనూ యాప్ కారణంగా పత్తి రైతులు యాతనలు పడ్డారు. పంజాబ్ రైతులైతే ఈ యాప్ తమకొద్దని తిరస్కరించారు. ఈ క్రమంలో దేశంలో పత్తి మార్కెట్ తీవ్రమైన కుదుపులు ఎదుర్కోవడం కారణంగా పత్తి పండింఏ రైతులకు శరాఘాతంగా మారింది. దీనిపై కేంద్రం వెంటనే స్పందించి, దేవీయంగా పత్తి రైతులను ప్రోత్సహించాల్సి ఉంది.

## కాంగ్రెస్ లోకల్ కసరత్తు

లోకల్ పోరుకు ముందు తెలంగాణలో సరికొత్త రాజకీయం. అసలే నువ్వానేనా అన్నట్లుగా నడుస్తోన్న పొలిటికల్ ఫైట్‌లో..అప్పర్ హ్యాండ్ కోసం అటు కాంగ్రెస్..ఇటు బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. పత్తి కొనుగోళ్ల కోసం సీసీఐ పెట్టిన రూల్స్‌లో రైతులు అవస్థలు పడుతున్నారని ఎక్స్‌పోజ్ చేస్తోంది బీఆర్ఎస్. గతంలోనూ స్థానిక ఎన్నికలకు సిద్ధమైన టైమ్‌లోనే యూరియా కొరత సర్కార్‌ను రోడ్డుకు ఈడ్చింది. ఇప్పుడు కాటన్ పాలిటిక్స్‌కు అధికార పార్టీని కలవరపెడుతున్నాయి. జూబ్లీహిల్స్ బైఎలక్షన్ హడావుడి అయిపోయింది. ఇక ఇప్పుడు రూరల్ తెలంగాణ మీద ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్. అసలే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. పైగా రైతుల సమస్యలు హైలెట్ చేస్తేనే తమకు ప్రజాదరణ దక్కుతుందని లెక్కలు వేసుకుంటోంది కారు పార్టీ. ఈ క్రమంలోనే ఆదిలాబాద్‌లో కేటీఆర్, వరంగల్‌లో హరీశ్‌రావు పత్తి రైతులను కలిసి వాళ్లు ఎదుర్కొంటున్న అవస్థలను తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలోనే పత్తి కొనుగోళ్ల అంశం పెద్ద దుమారమే రేపుతోంది. సీసీఐ.. పెడుతున్న కొర్రీలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తమ గొంతు కలుపుతోంది.సరిగ్గా స్థానిక ఎన్నికలకు ముందు పత్తి కొనుగోళ్ల అంశం తెరమీదకు రావడంతో అధికార కాంగ్రెస్ ఆందోళన చెందుతోందట. గతంలోనూ కాంగ్రెస్ సర్కార్ లోకల్ బాడీ ఎన్నికలకు రెడీ అయిన టైమ్‌లోనే..యూరియా కష్టాలు అధికార పార్టీని కలవరపెట్టాయి. బస్తా యూరియా కోసం రైతులు రోడ్డెక్కి ఆందోళన చేయడం..అప్పటికి ఇప్పటికి తేడాను పోలుస్తూ బీఆర్ఎస్ అటాక్ చేసింది. దీంతో స్థానిక ఎన్నికలు పెడితే ఓడిపోవడం ఖాయమని ఎమ్మెల్యేలు తెగేసి చెప్పేయడంతో కాంగ్రెస్ సర్కార్ బ్యాక్ స్టెప్ వేసిందన్న టాక్ ఉంది.ఇప్పుడు మళ్లీ స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ రాబోతున్న వేళ పత్తి కొనుగోళ్ల ఇష్యూ చర్చకు దారి తీస్తోంది. ఇది కూడా రైతులకు ముడిపడిన అంశం. పైగా గ్రామీణ తెలంగాణలో ప్రభావం చూపిస్తుంది కూడా. అందుకే పత్తి కొనుగోళ్ల అంశాన్ని బీఆర్ఎస్ హైలెట్ చేస్తోందన్న చర్చ మొదలైంది. ఇదే అధికార పార్టీని కలవరపెడుతోందట. అయితే అప్పుడు యూరియా అయినా..ఇప్పుడు పత్తి కొనుగోళ్లు అయినా రెండూ కేంద్ర పరిధిలోనివే. యూరియా పూర్తిగా కేంద్రం నుంచి రావాల్సి ఉన్నా..అడ్వాన్స్‌గా యూరియా తెప్పించుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్ అయిందన్న విమర్శలు వచ్చాయి. ఇప్పుడు పత్తి కొనుగోళ్లు కూడా కేంద్రం పరిధిలోని సీసీఐ పర్యవేక్షణలో కొనసాగుతోంది.సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధనలే తెలంగాణ రైతంగానికి శాపంగా మారాయంటున్నారు. అయితే నిబంధనలు పెట్టింది సీసీఐ అయినప్పటికీ..రాష్ట్ర వ్యవసాయ శాఖ ముందుగానే మేల్కొని ఉంటే ఈ ఇబ్బందులు వచ్చేవి కావంటోంది బీఆర్ఎస్. తమ హయాంలో రైతులకు చిన్న ఇబ్బంది రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెబుతోంది. తేమ శాతం, ఫింగర్ ప్రింట్ విధానం అంటూ రైతులను ఇబ్బంది పెడుతున్నారని దుమ్మెత్తిపోస్తోంది అపోజిషన్. తేమ శాతం, సీసీఐ నిబంధనలను సడలించే వరకు పోరాడుతామంటోంది బీఆర్ఎస్.అయితే అన్ని పార్టీల కంటే కారు పార్టీ పత్తి రైతుల అంశాలను హైలెట్ చేస్తోంది. అది కూడా లోకల్ బాడీ ఎన్నికలకు ముందు. రాబోయే రోజుల్లో ఎక్కడికక్కడ ధర్నాలు, రాస్తారోకోలకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే అధికార కాంగ్రెస్‌కు గుబులు పుట్టిస్తోంది. అటోఇటో జూబ్లీహిల్స్‌లో అయితే మంచి మెజార్టీతో గెలిచాం కానీ..స్థానిక ఎన్నికల్లో సత్తా చాటకపోతే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పుట్టి మునుగుతుందని టెన్షన్ పడుతోందట అధికార పార్టీ.తెలంగాణలో ఈసారి 45.32 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగైందని లెక్కలు చెబుతున్నాయి. 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చిందట. సీసీఐ కొత్త నిబంధనలే ఇప్పుడు పత్తి కొనుగోళ్ల పంచాయితీకి కారణమవుతున్నాయి. పత్తి కొనుగోలు చేసే జిన్నింగ్ మిల్లులకు గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది సీసీఐ. ఎల్-1, ఎల్-2 ఎల్-3 విధానాన్ని తీసుకురావడంతో..కొత్త తలనొప్పులు వచ్చాయి.తెలంగాణలో ఎకరాకు 10 నుంచి 14 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడి వస్తుంది. కానీ ఎకరాకు 7 క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటామని షరతులు పెట్టింది సీసీఐ. జిన్నింగ్ మిల్లులు 325 ఉంటే..కొనుగోళ్లు చేసేందుకు 256 మిల్లులకు మాత్రమే పర్మిషన్ ఇచ్చింది. దీంతో సీజన్ ప్రారంభమై నెల రోజులైనా..ఇప్పటివరకు లక్ష క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారు. చాలా మిల్లుల దగ్గర కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో రైతులు ఆందోళన బాట పడుతున్నారు. అన్నదాతలకు తోడుగా ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా రోడ్డెక్కుతోంది. ఇదే ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. లోకల్ పోరుకు ముందు కాటన్ పాలిటిక్స్ ఎలా ఎఫెక్ట్ చూపిస్తాయో చూడాలి.

## నక్సల్స్ ఏరివేతే కాదు...గిరిజనుల అభివృద్ధి ముఖ్యం!

**కార్పొరేట్ల కన్ను అటవీ ప్రాంతాలపైన, కొండల కింద ఉన్న గనుల పైన పడటంతో గిరిజనులను అక్కడి నుండి వెళ్లగొట్టడానికి వివిధ పేర్లతో కుట్రలు జరుగుతున్నాయన్నది లెఫ్ట్ పార్టీల వాదనగా ఉంది. ఇది ఎంత వరకు నిజయమో తెలియాలి. ఇదే నిజమైతే దీనికి ప్రజాస్వామ్య పద్దతిలో లెఫ్ట్ నేతలు కూడా పోరాటం చేపట్టాలి. ప్రజలను సమీకరించాలి.**



అడవులను నాశనం చేసేవారు ఎంతటి వారైనా నిలదీయాల్సిందే. అటవీ హక్కులను తిరస్కరిస్తున్నట్లుగా గుర్తిస్తే అందుకు ప్రజా ఉద్యమాలను నిర్వహించాలి. గిరిజనులతో నామమాత్రంగా కూడా చర్చించకుండానే పలు ప్రాజెక్టులను వారి నివాస ప్రాంతాల్లో చేపడుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. చట్ట ప్రకారం తప్పనిసరైన గ్రామసభలనుసైతం దాటవేస్తున్నారు. ఈ తరహా సర్కారీ దమనకాండపై అసంతృప్తిని, నిరసనను వ్యక్తం చేయడానికి కూడా అవకాశం ఇవ్వకుండా ఉక్కుపాదం మోపుతున్నారని అంటున్నారు. లెఫ్ట్ పార్టీలకు ఉద్యమాలు, పోరాటాలు కొత్త కాదు. ఇవే నిజమైతే ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగానే తీవ్ర నిర్బంధ చర్యల ద్వారా మావోయిస్టులపై పై చేయి సాధించవచ్చు. కానీ, అణచివేతకు గురవుతున్న ప్రజానీకపు జీవన పరిస్థితుల్లో మార్పు రాకుంటే వారిలోని అసంతృప్తి మరోరూపం తీసుకోవచ్చు. ఇది ఒక సామాజిక ఆర్థిక సమస్య. క్షేత్రస్థాయిలో అసమానతలు రూపుమాపడమే దీనికి పరిష్కారం కావాలి. అలాగే గిరిజనులను పాలనలో భాగస్వాములను చేయాలి. వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో నిర్ణయాధికారం వారిదే కావాలి. విద్య, వైద్య సౌకర్యాలతో పాటు, ఉపాధిని పెద్ద ఎత్తున కల్పించాలి. దీంతో అడవుల్లో అన్నల అవసరం రాకపోవచ్చు. మావోయిస్టుల పేరుతోనో, వారి సానుభూతిపరుల పేరుతోనో గిరిజనులపై పోలీసుల వేధింపులను, నిర్బంధాన్ని తక్షణం నిలిపివేయాలి. ఇకపోత నక్సల్స్ ఏరివేత వెనక ఇదే పరమార్థం అని అంటున్నారు. నక్సల్స్ ఏరివేతతో అటవీ సంపద వినాశనాన్ని ముడిపెట్టరాదు. ఇవి రెండు కూడా వేర్వేరు అంశాలు. అందువల్ల మావోయిస్టులు ఏరివేతను అడవుల సంరక్షణతో పోల్చరాదు. అడవులను కార్పోరేట్లకు కట్టిపెడుతున్నారని ఖచ్చితమైన సమచారం ఉంటే ఎవ్వరైనా పోరాడవచ్చు. ఇకపోతే లొంగిపోవడానికి వచ్చిన నక్సల్స్ నేత హిడ్మాను, ఆన భార్య, ఇతర అనుచరులను మట్టుపెట్టారని, క్రెడిట్ దక్కించు కోవడానికే పోలీసులు ఈ పనిచేశారని వస్తున్న వార్తలపై పోలీసులే నిజాలు వెల్లడిస్తారని అనుకుంటే పోరపాటే. ఎందుకంటే ఖాకీ దుస్తులు వేసుకున్న తరవాత వారికి మానవత్వం అన్నది ఉండదు. నక్సలైట్ ఉద్యమంలో ఎందరో పోలీసులు అసువులు బాసారు. ఎందరో క్రూరంగా హత్యకు గురయ్యారు. మందుపాతరలకు బలయ్యారు. ఇవన్నీ వారు తప్పకుండా పరిగణలోకి తీసుకుంటారు. దీనికితోడు ప్రభుత్వం వారికి టార్గెట్లు విధించింది. అందువల్ల చిక్కిన అవకాశాన్ని వదులుకోరు. అందులోనూ నక్సల్స్ విషయంలో అస్సలు ఉండదు. మనం ఇక్కడ రెండు వైపులా ఆలోచన చేయాలి. నక్సల్స్ కూడా తమ ఉద్యమంలో కిరాతకంగా వ్యవహరించారు. చంపడంలో ఆరితేరారు. ఖతం చేయడమే వారి ఉద్యమంగా సాగింది. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. మొత్తంగా నక్సల్స్ ఉద్యమంలో రెండువైపులా ప్రాణనష్టం జరిగింది. అమాయకులను ఎందరినో వారు పొట్టన పెట్టుకున్నారు. నేతలను బలితీసుకున్నారు. దీంతో వారు సాధించిందేమీ లేకపోగా, ఉద్యమం వల్ల దేశానికి తీవ్ర నష్టమే జరిగింది. అందుకే హిడ్మా లొంగిపోవడానికి వచ్చినా పట్టుకుని కాల్చేశారని అంటున్నారు. పోలీసులు అవకాశం కోసం చూస్తారు. అదను చూసి దెబ్బ తీస్తారు. ఇదంతా ఎలా ఉన్నా ఇరువైపులా హింస సరికాదు. నక్సల్స్ కూడా ప్రజల పక్షాన పోరాడడం మాని కేవలం అడవుల్లోనే ఉంటూ హింసాత్మక ఘటనలతో భీతావాహ పరిస్థితులను సృష్టించారు. నిజంగానే ఇప్పటికైనా నక్సల్స్ ఉంటే వారంతా జనజీవన స్రవంతిలోకి రావాలి. ప్రజల పక్షాన సమస్యలపై పోరాడాలి. ఇకపోతే అసలు ఆపరేషన్ కగార్ చేపట్టిందే హిడ్మా కోసమని, ఆయన కోసం డెడ్‌లైన్ కూడా పెట్టారని, ఆ గడువులోపలే పనిపూర్తయిందని మీడియాలో వస్తున్న కథనాలను చూస్తూనే ఉన్నాం. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కూడా పదేపదే మార్చి అంటూ టార్గెట్ పెడుతూనే ఉన్నారు. అందుకే తాజా రెండు ఎన్‌కౌంటర్లతో ఏం జరిగిందో అర్థం చేసుకోవచ్చు. భయోత్పాతం సృష్టించడమే లక్ష్యంగా జరిగే పోలీసు కనుసన్నల్లో జరిగే ఈ తరహా సంఘటనలు ఎంతమాత్రం సమర్థనీయం కాదని కొందరు అంటున్నారు. నక్స్లకు మద్దతుగా నిలిచిన వారికి ఇది మారణహోమంగానే ఉంటుంది. అదే సందర్భంలో రాజకీయ నేతలను, పోలీసులను నక్సల్స్ అత్యంత కిరాతకంగా హత్య చేసిన పలు సందర్భాల్లో ఇప్పుడు విమర్శలు చేస్తున్నవారు ఏనాడూ స్పందించలేదు. నక్సల్స్‌కు భయపడి వీరంతా మిన్నకున్నారు. నిజానికి



# మహేశ్ బాబు మేనకోడలు తెరంగేట్రం

నటశేఖర కృష్ణ నట వారసుడిగా పరిచయమైన మహేశ్‌బాబు ప్రస్తుతం టాలీవుడ్ సూపర్‌స్టార్‌గా వెలుగొందుతున్న విషయం విదితమే. త్వరలో ఆయన కుటుంబం నుంచి మరో స్టార్ రానున్నది. తానెవరో కాదు. మంజుల ఘట్టమనేని గారాలపట్టి, సూపర్‌స్టార్ కృష్ణ మనవరాలు, మహేశ్‌బాబు మేనకోడలు అయిన జాన్వీ ఘట్టమనేని. ఇటీవల వెలుగు చూసిన జాన్వీ ఫొటోలకు సోషల్ మీడియాలో అద్భుతమైన స్పందన వస్తున్నది. త్వరలో తెరపై కనిపించనున్న అత్యంత అందమైన అమ్మాయిగా ఇండస్ట్రీ వర్గాలు ఆమెను కొనియాడుతున్నాయి. అందం, అభినయంతో పాటు పెయింటింగ్, డ్యాన్స్, ఫిట్‌నెస్, డ్రైవింగ్, గేమింగ్ ఇలా పలు రంగాల్లో ప్రతిభ కనపరుస్తున్నారు జాన్వీ. అందం, ప్రతిభ, వారసత్వ మేలు కలయికగా జాన్వీని పలువురు అభివర్ణిస్తున్నారు. నిజానికి జాన్వీ తల్లిగారైన ఘట్టమనేని మంజుల ఒకప్పుడు హీరోయిన్ కావాల్సింది. కానీ కృష్ణ అభిమానులు అందుకు అంగీకరించలేదు. ఈ విషయంపై మంజుల మాట్లాడుతూ 'నన్ను అడ్డుకున్న వారే ఇప్పుడు జాన్వీ రాక కోసం ప్రార్థిస్తున్నారు. జాన్వీ చిరునవ్వు నా ప్రార్థనలకు సమాధానం' అన్నారు. తన తల్లి దర్శకత్వం వహించిన 'మనసుకు నచ్చింది' సినిమా ద్వారా పదేళ్ల వయసులోనే కెమెరా ముందుకొచ్చిన జాన్వీ.. తన సహజమైన నటనతో అందర్నీ ఆకట్టుకున్నది. త్వరలో ఈ ఘట్టమనేని అందం కథానాయికగా పరిచయం కానున్నది. దానికి సంబంధించిన వివరాలు త్వరలోనే వెలుగు చూడనున్నాయి.


# కొత్త సినిమాకు గ్రీన్‌సిగ్నల్?



'కాంతార' ఫ్రాంఛైజీతో దేశవ్యాప్తంగా పాపులర్ అయ్యారు కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి. స్వీయ దర్శకత్వంలో ఆయన నటించిన 'కాంతార: చాప్టర్1' చిత్రం దేశవ్యాప్తంగా 800కోట్లకు పైగా వసూళ్లతో దూసుకుపోతున్నది. ఈ నేపథ్యంలో రిషబ్‌శెట్టి నటించే తాజా సినిమాల అప్‌డేట్స్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. 'హనుమాన్' సీక్వెల్ 'జై హనుమాన్'లో రిషబ్‌శెట్టి కథానాయకుడిగా నటించబోతున్న విషయం తెలిసిందే. జనవరిలో ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్లనుంది. ఇదిలావుండగా.. రిషబ్‌శెట్టి మరో తెలుగు సినిమాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని తెలిసింది. అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నారని, పీరియాడిక్ కథాంశమిదని, దీనికి 'ఆకాశవాణి' ఫేమ్ అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహించే అవకాశముందని ఫిల్మ్‌నగర్ టాక్.

# మహారాష్ట్ర సరిహద్దుల్లో

అగ్ర హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'రౌడీ జనార్దన్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. కీర్తి సురేశ్ ఇందులో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. రవి కిరణ్ కోలా దర్శకత్వంలో దిల్ రాజు, శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం మహారాష్ట్ర సరిహద్దుల్లోని ఓ తీర ప్రాంతంలో జరుగుతున్నది. ఈ తొలి షెడ్యూల్‌లో విజయ్, కీర్తి సురేశ్‌లపై రొమాంటిక్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఇందులో హీరోహీరోయిన్ల పాత్రలు కూడా నువ్వా-నేనా అనేలా ఉంటాయట. విజయ్ దేవరకొండ ఇందులో రౌడీ తరహా పాత్ర పోషిస్తుంటే, రౌడీ రాణిలా కీర్తి సురేశ్ పాత్ర ఉంటుందట. వీరిద్దరి మధ్య సాగే ప్రేమ సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలుస్తాయని తెలుస్తున్నది. గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో డాక్టర్ రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. వివేక్ ఓబెరాయ్, సముద్రఖని ఇందులో ఇతర పాత్రధారులు. మహారాష్ట్ర సరిహద్దుల్లో అగ్ర హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'రౌడీ జనార్దన్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. కీర్తి సురేశ్ ఇందులో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.





## నవ్వించే స్పై డ్రామా

# చైనా పీస్

నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా రూపొందుతున్న స్పై డ్రామా 'చైనా పీస్'. అక్కి విశ్వనాధరెడ్డి దర్శకుడు. మూన్ లైట్ డ్రీమ్స్ సంస్థ నిర్మిస్తున్నది. యూనిక్ కాన్సెప్ట్‌తో, యాక్షన్, థ్రిల్, హ్యూమర్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా రూపొందుతున్నదని మేకర్స్ తెలిపారు. త్వరలో విడుదల కానున్న ఈ సినిమాలో హర్షిత బండ్కమూరి, కమల్ కామరాజు, గులాసీ, రఘుబాబు, రంగస్థలం మహేశ్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సురేశ్ గరుతు, సంగీతం: కార్తీక్ రోడ్రిగ్జ్.



# ఇది పక్కా తెలంగాణ సినిమా

'ఖమ్మం, వరంగల్ మధ్య జరిగిన ఓ సంఘటన ఆధారంగా దర్శకుడు ఈ కథ రాసుకున్నాడు. ప్రేమతో కూడిన విషాదభరితమైన ఈ సంఘటన ఆ ఊరిలోనే సమాధి అయింది' అన్నారు దర్శకుడు వేణు ఊడుగుల. ఆయన ఓ నిర్మాతగా ఈటీవి విన్ ఒరిజినల్ ప్రొడక్షన్స్‌తో కలిసి తెరకెక్కించిన చిత్రం 'రాజు వెడ్స్ రాంబాయి'. సాయిలు కంపాటి దర్శకుడు. నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకురానుంది. నిర్మాతలు బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సినిమా చూసిన ప్రేక్షకులు ఎమోషనల్ ఫీల్‌తో బయటకొస్తారని బన్నీ వాసు అన్నారు. ఇది పక్కా తెలంగాణ ప్రేమకథా చిత్రమని, ఇక్కడి స్థానికత, ప్రజల జీవితాలను ఆవిష్కరిస్తుందని నటుడు చైతు జొన్నలగడ్డ తెలిపారు. సింగిల్ నరేషన్‌లో వేణు ఊడుగుల ఈ కథకు ఓకే చెప్పారని దర్శకుడు సాయిలు కంపాటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత వంశీ నందిపాటి, ఈటీవి విన్ నితిన్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మరో తెలుగు దర్శకుడితో?

తమిళ అగ్ర హీరో సూర్య తెలుగు సినిమాలపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారు. ఇప్పటికే ఆయన వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. సితార ఎంటర్‌టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. దీని తర్వాత మరో తెలుగు దర్శకుడి కథకు కూడా సూర్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. ఆ దర్శకుడెవరో కాదు, బ్లాక్‌బస్టర్ 'గీతగోవిందం' దర్శకుడు పరశురామ్. ఇటీవలే సూర్యకు పరశురామ్ ఓ కథ వినిపించారట. సూర్యకు కూడా కథ బాగా నచ్చడంతో నటించేందుకు ఓకే చెప్పారట. ఈ చిత్రాన్ని దిల్‌రాజు నిర్మిస్తారని సమాచారం. ఇదిలావుంటే, వెంకీ అట్లూరి సినిమా తర్వాత ఓ తమిళ సినిమాకు కమిటయ్యారు సూర్య. ఆ సినిమా తర్వాత పరశురామ్ సినిమా చేయాలని సూర్య భావిస్తున్నారట. అయితే.. పరశురామ్ మాత్రం వెంకీ సినిమా వెంటనే తన సినిమా చేయాలని పట్టుబడుతున్నాడని తెలుస్తున్నది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Sar
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013 T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.